బునాదిగాని కాల్వకు కాళేశ్వరం జలాలు

- సొంత నిధులతో కాల్వ పనులు పూర్తి చేశాం
- చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో పెరిగిన భూగర్భ జలాలు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లు
- బీఆర్ఎస్‌తో అన్ని రంగాల అభివృద్ధి.. సంక్షేమం
- ఆత్మకూర్.ఎం మండలంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం

ఉప్పలపహాడ్‌లో కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), నవంబర్ 26 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లు తప్పవని.. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నిరంతరం వెలుగులు ఉంటాయని బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి, మోదుగుబావిగూడెం, టీ రేపాక, ఉప్పలపహాడ్, పారుపల్లి, పల్లెపహాడ్, కొరటికల్, ఇప్పల, రేగులకుంటలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీ మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టాలన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఆత్మకూరు(ఎం) మండలానికి సాగునీరును అందించడానికి బునాదిగాని కాల్వ పనులను సొంత నిధులతో పూర్తి చేయించామని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో కాల్వ ద్వారా కాళేశ్వరం జలాలు అందిస్తామని చెప్పారు. మండలంలోని పారుపల్లి, టీ రేపాక, కామునిగూడెం, కప్రాయపల్లిలో బిక్కేరు వాగుపై కోట్లాది రూపాయలతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీంతో భూగర్భ జలాలు పెరిగి రైతాంగానికి మేలు జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని సౌభాగ్యలక్ష్మి, తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉచిత ప్రమాదబీమా, రూ.400లకే వంటగ్యాస్ సిలిండర్ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం మండలంలోని ఉప్పలపహాడ్‌లో కాంగ్రెస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గుమిడెల్లి యాదగిరి, సీనియర్ నాయకులు కడకంచి శ్రీశైలం, మహేందర్‌రెడ్డితో పాటు 10మంది బీఆర్ఎస్‌లో చేరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సర్పంచులు లగ్గాని రమేశ్‌గౌడ్, ఆకుల సరిత, దుంప వెంకటమ్మ, మాధవి, సత్తయ్యగౌడ్, మాధవి, ఎంపీటీసీ వెంకన్న, మాజీ ఎంపీపీ భాగ్యశ్రీ, జిల్లా నాయకుడు గడ్డమీది రమేశ్‌గౌడ్, మాజీ వైస్ఎంపీపీ దయాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, రాములు, యాదగిరి, మహేందర్‌రెడ్డి, భానుప్రకాశ్, మల్లేశ్, పర్వతాలు, నాగరాజు పాల్గొన్నారు.

వస్తాకొండూర్‌లో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

3 గంటల కాంగ్రెస్ కావాలా..

24 గంటల బీఆర్ఎస్ కావాలా!

ఏ కరెంట్ కావాలో రైతులు ఆలోచించాలి

- అభివృద్ధికి పట్టం కట్టాలి
- గుండాల మండలంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

గుండాల, నవంబర్ 26 : సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తుంటే, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల ఇస్తా అంటుందని.. ఏది కావాలో రైతులు ఆలోచన చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, వంగాల, అంబాల, పాచిల్ల, తుర్కలశాపూరం, గుండాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నానా అవస్థలు పడేవారని, కరెంటు లేక రాత్రిళ్లు బావుల దగ్గర పడుకుని మోటర్ పెట్టేవారన్నారు. రాష్ట్రం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్ 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్నాడని గుర్తు చేశారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. బిక్కేరు వాగుపై ఆలేరు నుంచి గుండాల వరకు కోట్లాది రూపాయలతో చెక్‌డ్యాంలు నిర్మించామన్నారు. గుండాల మండలానికి నవాబ్‌పేట రిజర్వాయర్ నుంచి దేవాదుల కాల్వల ద్వారా సాగు నీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గుండాల మండలానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గుండాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నారని, కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామృష్ణారెడ్డి, సెక్రటరీ జనరల్ సంగి వేణుగోపాల్‌యాదవ్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచులు భిక్షమమ్మ, హేమలత, భిక్షమయ్య, అబ్బులు, బాషిరెడ్డి, రేఖ నాయకులు కోలుకొండ రాములు, పురుగుల మల్లేశ్, గోపాల్‌దాస్ వెంకన్న, మల్లేశ్, సోమన్న, చారి, నాగరాజు, ప్రమోద్, సాయి, యాదయ్య, మాదరబోయిన శ్రీనివాస్, రాములు, గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

నేతన్నలకు సీఎం కేసీఆర్ పెద్దపీట

పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

- తీరని అన్యాయం చేసిన బీజేపీ సర్కార్
- పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వం విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు, నవంబర్ 26 : చేనేతలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెల కాంట్రాక్టును నేతన్నలకు ఇచ్చి ఎంతో మేలు చేశారన్నారు. హ్యాండ్లూం, హ్యాండీక్రాఫ్ట్ బోర్డును రద్దు చేసి కేంద్రం పద్మశాలీలకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేతపై జీఎస్టీని విధించి అంతులేని భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలి సామాజికవర్గంలో దేశం గర్వించే నేత కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు మీద హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ముచ్చటగా మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, కౌన్సిలర్లు దాసి నాగలక్ష్మి, బేతి రాములు, మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేశ్, పద్మశాలి నాయకులు చింతకింది మురళి, పాషకంటి జనార్దన్, ఆడెపు బాలస్వామి, దాసి సంతోష్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పద్మశాలీలు

బీఆర్ఎస్‌తోనే బహుజనుల అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం, నవంబర్ 26 : బహుజనుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడిలో ఆదివారం నిర్వహించిన తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల బహుజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన ముదిరాజ్‌లు, గొల్ల కురుమలు, గౌడ్‌ల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. దేశంలో మొట్టమెదటి సారిగా ప్రతి బీసీ కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించుకోవాడానికి హైదరాబాద్‌లో స్థలం కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సూదగాని హరిశంకర్‌గౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు నిరుగొండ బాలరాజ్ గౌడ్, తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బురి రవీందర్‌గౌడ్, మచ్చ వసంత, శ్రీనివాస్‌గౌడ్, కురిమిండ్ల ఈశ్వర్‌గౌడ్, పూడూరి నవీన్ గౌడ్, గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, ఓరిగంటి సతీశ్‌గౌడ్, మచ్చ రవి, కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతితో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్నగర్ : 9182777638